## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386   85220 22029

Land Line No : 08517 224194



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 04 సంచిక : 12 | గురువారం 25-04-2024 | పేజీలు :04 వెల:రూ.2.00


# సికింద్రాబాద్ లో బిఆర్ఎస్ ను ఓడించి కవితకు కెసిఆర్ బెయిల్ తెచ్చుకుంటారు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో తెలంగాణ కాంగ్రెస్ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. డబుల్ డిజిట్ సీట్లలో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్‌లపై సీఎం రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ గెలుపుతో 2004, 2009 రిపీట్ అవుతుందన్నారు రేవంత్‌రెడ్డి. సికింద్రాబాద్‌లో ఎవరు ఎంపీగా గెలిస్తే కేంద్రంలో ఆ పార్టీదే గెలుపన్నారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డిలు సికింద్రబాద్ ఎంపీలుగా గెలిచి కేంద్రంలో మంత్రి అయ్యారని, వారు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లో బీజేపీ గెలుపుకోసమే.. బీఆర్ఎస్ పద్మారావును బరిలో నిలిపిందని విమర్శించారు. బీఆర్ఎస్ తోపాటు.. బీజేపీపై కూడా రేవంత్ ఫైర్ అయ్యారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మతాలపేరుతో చిచ్చుపెట్టి కేంద్రంలోని మోదీ సర్కార్ ఓట్లు దండుకుంటోందని ధ్వజమెత్తారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌రావుతో కలిసి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దానం నాగేందర్ నామినేషన్ దాఖలుకు ముందు ప్యారడైజ్, ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్ మహంకాళి స్ట్రీట్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఈ వ్యాఖ్యలు చేశారు.కాగా.. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బాట సర్కిల్, ప్యాట్నీ సెంటర్, మహబూబ్‌కాలేజీ మీదుగా ర్యాలీగా వెళ్లారు. ఆ తర్వాత సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీతీరుపై మండిపడ్డారు దానం నాగేందర్.. ఫోన్ ట్యాపింగ్‌పై ఃఖీా తక్కువ మాట్లాడితే మంచిదన్నారు. సికింద్రాబాద్‌లో బీజేపీని గెలిపించేందుకు.. బీఆర్ఎస్ యత్నిస్తోందన్నారు. బీజేపీతో పొత్తుపెట్టుకుందామని కేటీఆర్ తనతో అన్నారన్నారు. కేసీఆర్‌పై తనకు గౌరవం ఉంది..

# నేడు తెలంగాణకు అమిత్ షా రాక

## సిద్దిపేటలో ప్రచార సభ ఖరారు
## నెలాఖరులో ప్రధాని మోదీ పర్యటన

న్యూఢిల్లీ,ఏప్రిల్24: పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ లో బీజేపీ అగ్రనేతలు రసగా పర్యటిం చనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. గురువారం మధ్యహాన్నం 12 గంటలకు సిద్ధిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. కాగా తెలంగాణలో ఐదు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు.గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బన్సల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల



కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు.ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటిం చనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.


# తెలంగాణ భవన్ నుంచి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభం..



హైదరాబాద్ : తెలంగాణ భవన్ నుంచి పోరుయాత్రకు గులాబీ దళపతి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. భవన్‌కు చేరుకున్న కేసీఆర్‌కు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. మొదట భవన్ ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు కేసీఆర్. అనంతరం కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. బాణాసంచా కాల్చి బీఆర్ఎస్ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.నేటి నుంచి 17 రోజుల పాటు సాగే ఈ యాత్ర కొనసాగనుంది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# బిలియనీర్ దోస్తులకు ప్రధాని 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: బిలియనీర్ మిత్రులకు ప్రధాని మోదీ సుమారు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ నేరానికి పాల్పడిన ప్రధాని మోదీని ఈ దేశం ఎన్నటికీ క్షమించదు అని ఆయన అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఇవాళ హిందీలో ఈ విషయాన్ని పోస్టు చేశారు. 16 లక్షల కోట్ల మొత్తాన్ని భారతీయుల బాధలను తీర్చేందుకు వాడేవాళ్లమన్నారు. కానీ అదానీ లాంటి వాళ్లను ఆ డబ్బును ఖర్చు



చేసినట్లు ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ తన సంపన్న మిత్రుల కోసం 16 లక్షల కోట్ల రుణాన్ని రద్దు చేశారని, అంత మొత్తం డబ్బుతో 16 కోట్ల యువతకు ఉద్యోగం కల్పించేవాళ్లమని రాహుల్ అన్నారు. ప్రతి ఏడాది ఆ 16 కోట్ల మంది ఉద్యోగులకు లక్ష ఇచ్చేవాళ్లమన్నారు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాది లక్ష ఇవ్వడం వల్ల వాళ్ల జీవితాలు మారేవన్నారు. 10 కోట్ల మంది రైతులను రుణాలను రద్దు చేస్తే .. లెక్కపెట్టలేనన్ని సంఖ్యలో ఆత్మహత్యలను ఆపేవాళ్లమన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు దాదాపు రూ.400కే గ్యాస్ సిలిండర్లను యావత్ దేశానికి అందించనున్నట్లు తెలిపారు. భారతీయ ఆర్మీకి చెందిన మూడేళ్ల ఖర్చును ఆ డబ్బుతో తీర్చేవాళ్లమన్నారు. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల ప్రజలకు గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్యను అందించవచ్చునని తెలిపారు.

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తా

## హామీలు అమలు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా
## మళ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేయను
## సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



సంగారెడ్డి,ఏప్రిల్24 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయమని.. ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హరీష్ రావు సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం (ఎల్లుండి) అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. కాగా రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు.మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హామీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హామీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగుబోతు అప్పుల సంసారంలాగా రూ.3,900 కోట్ల లోటు బ్జడెట్‌ను సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పగించారని, బాధ్యతగా వ్యవహరిస్తూ నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల కిస్తీలు, మిత్తి చెల్లించానని రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. ఎన్ని ఇబ్బంద లు ఉన్నా ప్రతీ నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ ప్రారంభం.. ఈడీ వాదనలు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ ప్రారంభమైంది .ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కేసులో బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రస్తుతం కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఈడీ వాదనలు వినిపిస్తూ.. పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 19 కింద కవితను చట్టబద్ధంగా అరెస్ట్ చేశామని తెలిపింది. అక్రమంగా అరెస్ట్ చేశారనే ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొంది.కాగా మంగళవారం మధ్యాహ్నం సైతం ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. అనంతరం న్యాయమూర్తి విచారణ నేటికివాయిదా వేశారు. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌజ్ అవెన్యూ కోర్టు పొడిగించిన విషయం తెలిసిందే. మరో 14 రోజులపాటు పొడిగిస్తూ మంగళవారం న్యాయమూర్తి కావేరి బవేజా ఆదేశాలు జారీ చేశారు. మే 7న ఉదయం ఆమెను కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు.ఈడీ తరఫున న్యాయవాది



జొహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కీలకపాత్ర పోషించిన కవితకు బెయిలు నిరాకరించాలని కోరారు. కవిత అరెస్టు విషయంలో చట్టవిరుద్ధంగా, కోర్టు ధిక్కరణకు పాల్పడలేదని స్పష్టంచేశారు. కవితను అరెస్టు చేయబోమని ఎక్కడా అండర్‌టేకింగ్ ఇవ్వలేదని, సమన్లు ఇవ్వబోమని మాత్రమే చెప్పామన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఎలాంటి లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వలేదని చెప్పారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

## ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత
## మళ్లీ బాలికలదే పైచేయి

హైదరాబాద్,ఏప్రిల్24: తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు.ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల



విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హాజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.

# వలసపక్షులను నమ్మకుంటే మోసమే

## మల్కాజిగిరికి రేవంత్ చేసింది సున్నా
## మల్కాజిగిరి ప్రచారంలో కెటిఆర్

మేడ్చల్ మల్కాజ్‌గిరి,ఏప్రిల్24 : మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత మీకు కనబడరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో రేవంత్ రెడ్డి స్వల్ప మెజార్టీతో గెలిచారని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంతో ఇచ్చింది. పీసీసీ, సీఎం పదవులు రావటానికి మల్కాజ్‌గిరి ప్రజలే కారణం. అలాంటి రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రజలకు ఏం చేయలేదు. పార్లమెంట్‌లో పత్తా లేకుండా పోయిండు. ప్రజలకు కష్టం వస్తే కనబడకుండా పోయిండు. ఈ వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత మీకు కనబడరు. మీకు 24 గంటలు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి అని ప్రజలను కేటీఆర్ కోరారు.

# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

## ఎవడి డప్పు వాడే కొట్టుకుంటే

గబ్బర్ సింగ్ సినిమాలో ఓ పాటకు ముందు ఎవడి డప్పు వాడు కొట్టండి అని హీరో అన్నట్టు నేడు వస్తున్న కొన్ని సర్వే సంస్థల తీరు అలాగే ఉంది. ఎగ్జిట్ పోల్ సర్వేలంటూ ఈ మధ్య పుట్టగొడుగుల్లా కొన్ని సంస్థలు పుట్టుకొస్తున్నాయి. లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు చెప్పడంలో ఘనాపాటీలు ఈ ఫేక్ సర్వే రాయుళ్లు. సాధారణంగా ఎన్నికల సమయంలో ఏ పార్టీ గెలవబోతోందనే ఉత్సాహం ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఆ ఉత్సాహాన్ని కొన్ని సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ఓ సర్వే సంస్థ ఫలానా పార్టీకి ఇంత మెజారిటీ వస్తుంది అని చెబుతుంది. మరో సర్వే సంస్థ వేరే పార్టీకి ఈసారి అధికారం తథ్యం అంటుంది. ఇప్పుడు ఇదే ట్రెండ్ దేశమంతటా నడుస్తోంది. సరిగ్గా జనం నాడి పట్టుకుని చేసే సర్వే సంస్థలు వేళ్ల మీద లెక్కపెట్టేవిగా ఉంటే, ఫేక్ సర్వే రిపోర్టులు ఇచ్చే సంస్థలు కోకొల్లలుగా ఉంటున్నాయి. ఏ సర్వే ఎలాంటిది ఎవరికి ఫేవర్ అన్నది కూడా కాస్త రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి ఇట్టే అర్థం అయిపోతుంది.గత రెండు ఎన్నికల నుంచి మార్కెట్‌లో సదరు సర్వేశ్వరులు దిగిపోయారు. రాజకీయ వ్యాపారానికి మించి సరిసాటి ఏదీ లేదని భావించి ఎక్కడ ఎన్నికలు జరిగినా వచ్చి వాలిపోతున్నారు. వారు చేస్తున్న విధానం ఏమిటి? తీసుకుంటున్న శాంపిల్స్ ఏమిటి? అన్నది కూడా తెలియడం లేదు. కేవలం కాకి లెక్కలు చెబుతూ చిలక జోస్యం చెబుతూ ఏ రాజకీయ పార్టీ గూటికాడ ఆ పాట పాడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఫలితంగా సర్వేలను నమ్ముతున్న రాజకీయ పార్టీలు బొక్క బోర్లా పడుతున్నాయి. కొన్ని పార్టీలు అయితే విపరీతంగా నమ్మేసి అధికారం నుంచి కూడా దిగిపోయి దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యం ఉంది. నిజానికి సర్వే వ్యవస్థ అన్నది చాలా ఉపయుక్తమైనది. తప్పులు ఏదైనా జరిగితే సరిదిద్దుకునేందుకు వాడుకోవచ్చు. ప్రజల మూడ్ ఇలా ఉంది అంటే వాటిని సెట్ రైట్ చేసుకుంటూ వెళ్ళేందుకు ఇవి ఉపయోగపడతాయి. కానీ, సర్వేలనే తప్పు దోవ పట్టిస్తూ తమకు అనుకూలంగా చేయించుకుంటూ తమను తాము మభ్యపెట్టుకుంటూ జనాలనూ మభ్యపెడుతూ వదులుతున్న కొన్ని సర్వేల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ అని అంటున్నారుఎవరితో బిజినెస్ రిలేషన్ ఉంటే వారికి అనుకూలంగా సర్వేలు చేసి ఇవ్వడం ఓ అలవాటుగా మారింది. దానివల్ల క్రెడిబిలిటీ ఆయా సంస్థలకే పోతోంది. మరి వాటికి కూడా సిద్ధపడి సర్వేలు చేస్తున్నారు అంటే దాని వెనుక ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అర్థం చేసుకోవాలని అంటున్నారు. సర్వేలు అంటే వెంటనే వచ్చే మాట ఫేక్ అని. జనాల మూడ్ ఏమిటో తెలియదు కానీ, భారీ నెంబర్లు వేసి ఫలానా పార్టీ గెలుస్తుంది అని వన్ సైడెడ్‌గా చెప్పేస్తున్న సర్వే రాయుళ్ళను అంతా చూస్తున్నారు. జాతీయ సంస్థలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. వారికి ఉన్న ప్రయోజనాలు ఏమిటో, ఎవరిని నెత్తిన పెట్టుకుని వస్తున్నారో, జనాల చేత ఎవరిని మోయించాలని చూస్తున్నారో, దాని వెనక వారికి ఉన్న ఇంట్రెస్ట్ ఏమిటి అన్నది అందరికీ తెలుసు. ఇలాంటి ఫేక్ సర్వేలను చూసిన జనాలు మాత్రం అసలు నమ్మడం మానేస్తున్నారు. కేవలం పలుకుబడి డబ్బులకు లొంగిపోయిన ప్రతిష్టాత్మకమైన జాతీయ సంస్థలు కూడా సర్వేలు ఇస్తున్నాయంటే దిగజారుడు పోకడలకు ఇది నిదర్శనం అని అంటున్నారు.నాలుగు నెలల క్రితం తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన అనేక సర్వేలు తప్పని నిరూపించబడ్డాయి. ఇప్పుడు ఏపీలో వస్తున్న సర్వేల తీరుని కూడా జనాలు తమ తీర్పు ద్వారా ఎక్కడో పెడతారు అనే అంటున్నారు. మొత్తానికి సర్వేలకు కాలం చెల్లింది అనే అనుకుంటున్నారు మెజారిటీ జనాలు. దిగజారుడు తీరుతో ఇస్తున్న సర్వేలు వస్తున్న పోకడలు చూసిన విద్యావంతులు కానీ, టీవీలు చూస్తున్న వారు కానీ సోషల్ మీడియాలో చురుకుగా ఉండేవారు కానీ, అసలు నమ్మడం లేదు సరికదా వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

## నాగర్ కర్నూలు నీదా...నాదా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 24 (న్యూస్ పల్స్)లంగాణలో జరగనున్న లోక్‌సభ స్థానాల్లో నాగర్ కర్నూల్ ఒకటి. ప్రతి ఎన్నికలోనూ ఇక్కడి ఓటర్లు విలక్షణ తీర్పునిస్తారనే పేరుంది. ఈ ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానంలో గద్వాల, అలంపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఆలంపూర్, అచ్చంపేట ఎస్సీ రిజర్వ్‌డ్ కాగా.. మిగిలిన నియోజకవర్గాలు జనరల్. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 7 స్థానాల్లో గద్వాల, ఆలంపూర్ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నాగర్‌కర్నూల్ స్థానంలో 17.32 లక్షల ఓటర్లున్నారు. వీరిలో సుమారు 20% ఎస్సీ ఓటర్లుండగా, ఎస్టీ ఓటర్ల సంఖ్య దాదాపు 1.6 లక్షలు. ఇక్కడ 3.75 లక్షల వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లున్నాయి. మొత్తం ఓటర్లలో 88 శాతం మంది గ్రామీణ ప్రాంతాల వారే.ఈసారి నాగర్ కర్నూల్ స్థానంలో త్రిముఖ పోరు జరుగుతుండగా, ఈ పోరులో కాంగ్రెస్, బీజేపీలు ముందున్నాయి. కాంగ్రెస్ నుంచి పార్టీ సీనియర్ నేత డా. మల్లు రవి, బీజేపీ నుంచి మాజీమంత్రి, సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్‌ప్రసాద్, బరిలో ఉన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఈసారి ఈ సీటు బీఎస్పీకి దక్కగా, ఇక్కడి నుంచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. 1998లో ఇక్కడ కాంగ్రెస్ తరపున డా. మల్లు రవి గెలిచారు. 1999, 2004లో టీడీపీ తరపున మందా జగన్నాథం, 2009లో ఆయనే కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. 2014 ఎన్నికల్లో ఈ సీటు నుంచి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి నంది ఎల్లయ్య ఎంపీ అయ్యారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు విక్టరీ కొట్టారు.అనాదిగా ఈ నియోజక వర్గం కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా దీనిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సీటు పరిధిలో లక్షకు పైగా మెజారిటీ సాధించటం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, 6 పథకాల ప్రభావం, కొత్తగా వస్తు?న్న ఉద్యోగాల నోటిఫికేషన్ల వల్ల తమ గెలుపు నల్లేరుపై నడకే అని ఆపార్టీ లీడర్లు అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం వంగూరు మండలం కొండారెడ్డి పల్లి కావడం, కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ గ్రామస్థాయిలో మంచి పట్టు ఉండటం తమకు మంచి మెజారిటీని తెచ్చి పెట్టనున్నాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.మరోవైపు ఈ సీటును ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బంగారు లక్ష్మణ్ కుమార్తె శృతి సుమారు 1.30 లక్షల ఓట్లు సాధించారు. కానీ, ఆమెను పక్కనబెట్టిన పార్టీ అధిష్ఠానం బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడైన భరత్ ప్రసాద్‌ను బరిలో దించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఆ పార్టీ ఓటర్ల మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ నాగర్ కర్నూలులో ఏర్పాటైన బహిరంగ సభలో పాల్గొని కొంత జోష్ తెచ్చే యత్నం చేశారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరున్న సీనియర్ నేత రాములుకున్న పరిచయాలు, అయోధ్య అంశం, మోదీ చరిష్మా తనకు కలసి వస్తాయని బీజేపీ అంచనా వేసుకుంటోంది. తాము అధికారంలోకి వస్తే పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టుకు అండగా నిలుస్తామని, శ్రీశైలానికి నల్లమల అభయారణ్యం నుంచి ఎలివేటెడ్కారిడార్, గద్వాల ? రాయచూర్ వయా మాచర్ల రైల్వే లైన్ నిర్మాణం, హార్టికల్చర్ వర్సిటీ వంటివి అమలు చేస్తామని ఆ పార్టీ ప్రజలకు హామీ ఇస్తోంది.బీఆర్ఎస్–బీఎస్పీ పొత్తులో భాగంగా ఈ సీటులో ఈసారి బీఎస్పీ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బరిలో నిలిచారు. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రవీణ్కుమార్, కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకుంటు న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిన ఈ నేతను ఓటర్లు ఏమేరకు రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. తనకు బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ ఓట్లు దక్కుతాయని ఆయన నమ్ముతున్నారు.

## స్కిల్ శిక్షణలో బయోమెట్రిక్ మోసాలతో కేంద్రానికి టోకరా

### తెరపైకి బయోమెట్రిక్ స్కామ్

మంచిర్యాల, ఏప్రిల్ 24 మగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ బయోమెట్రిక్ ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. ముఠాకు చెందిన నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి నకిలీ ఫింగర్ ప్రింట్ మిషన్, లిక్విడ్, నకిలీ వేలి ముద్రలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకున్నారు.రామగుండం సీపీ శ్రీనివాస్ సమక్షంలో నిందితుల్ని పోలీసులు ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలం గజ్జెర గ్రామానికి చెందిన పిఎంకెకె భార్మణి మల్లిఖార్జున్, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేటకు చెందిన షేక్ సలీమ్ జాఫర్, అదే గ్రామానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ పాటిబండల వెంకటేశ్వర్లు, మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొత్తపల్లి దేవేందర్‌లు ఈ మోసానికి పాల్పడ్డారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కౌశల్య కేంద్రం పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కోసం వివిధ కోర్సులను ఉచితంగా అందిస్తున్నారు.దేశంలోని నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం భోపాల్‌కు చెందిన అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కుఅప్పగించింది. ఈ సంస్థకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో కార్యాలయం ఏర్పాటు చేశారు.సాహిల్ వలి భోపాల్లోని ప్రధాన కార్యాలయ నిర్వాహకుడిగా, ఆవునూరి శ్రీనివాస్ హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ లో కార్యాలయ ఇంఛార్జిగా ఉన్నారు. హైదరాబాద్ కార్యాలయం పరిధిలో మంచిర్యాలతోపాటు హుజూర్ నగర్, జనగామలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఉన్నాయి.నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఏ1 మల్లికార్జున్ మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా పనిచేస్తున్నాడు. 2020 నుండి, ప్రతి సెంటర్లో సంవత్సరానికి 320 మంది చొప్పున నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఇస్తున్నారు. ఈ కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కో యువతకు రూ.13వేల చొప్పున నిధులు మంజూరు చేసేది.ఈ ఏడాది నుంచి విద్యార్థుల సంఖ్యను 720కి పెంచి ఒక్కో యువతకు రూ.13వేలు కేటాయించారు. ఈ కోర్సులకు హాజరయ్యే అభ్యర్థుల హాజరు ఆధారంగా మాత్రమే నిధులు కేటాయిస్తారు. మంచిర్యాల కేంద్రంలో ఈ ఏడాది 300 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ప్రస్తుతం ప్రతిరోజు సగటున 50 మంది హాజరవుతుండడంతో సంస్థ నిర్వాహకుడు అవునూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల సెంటర్ ఇన్చార్జి మల్లికార్జున్, సలీం జాఫర్ లసహాయంతో 250 మంది అభ్యర్థుల నకిలీ వేలిముద్రలు సృష్టించారు.వెంకటేశ్వర్లు, హాజరుకాని అభ్యర్థులను బయోమెట్రిక్ మిషన్ ద్వారా నకిలీ వేలిముద్రలతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి లక్షలాది రూపాయల నిధులు కొల్లగొట్టారు.మంచిర్యాల పీఎంకేకే ఖఓఐఐ సెంటర్లో బయోమెట్రిక్ హాజరు కోసం నకిలీ వేలిముద్రలు వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ తో పాటు మంచిర్యాల పోలీసులు దాడి చేసి ఆఫీస్ ఇన్చార్జ్ గా ఉన్న కొత్తపల్లి దేవేందర్ ను పట్టుకున్నామని రామగుండం సీపీ తెలిపారు.దేవేందర్ ఇచ్చిన సమాచారం మేరకు విద్యార్థుల నకిలీ వేలి ముద్రలను, హాజరు రిజిస్టర్లు మొదలైనవి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అతీ.ఔనీ.268/2024, జ/బవఞ.420, 465, 468 తీ/లి 34 ఎఖఅ నమోదు చేశామని సిపి చెప్పారు. దేవేందర్ వాంగ్మూలం ఆధారంగా మంచిర్యాల పోలీసులు పీఎంకేకే సెంటర్ మేనేజర్గా ఉన్న ఏ1) బర్మానీ మల్లికార్జున్ హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని విచారించామన్నారు.బర్మానీ మల్లికార్జున్ అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజర్ గా పనిచేస్తున్నాడు. వారి ప్రధాన కార్యాలయం భోపాల్‌లో ఉంది.తెలంగాణా ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. దాని ఇన్చార్జ్ అవనూరి శ్రీనివాస్, వారి పథకం ప్రకారం, అతను వరంగల్ జిల్లా నర్సంపేటలోని పీఎంకేకే కేంద్రానికి ఇన్చార్జిగా ఉన్న విజయ్ ను సంప్రదించి నకిలీ వేలిముద్రల గురించి సమాచారం ఇచ్చాడు.దీంతో మల్లికార్జున్ నర్సంపేటలో టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు వద్దకు వెళ్లి విద్యార్థుల వేలిముద్రలు వేయించాలని కోరాడు. ఆపై వెంకటేశ్వర్లు హార్డ్ వేర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న సలీమ్ జాఫర్ సహాయంతో 250 నకిలీ వేలిముద్రల ముద్రలు సేకరించారు. బయోమెట్రిక్ పరికరంలో వాటిని నిత్యం వినియోగించి, హాజరుకాని విద్యార్థుల కోసం వేలిముద్రల్ని రూపొందించాడు. ఏజెన్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి శిక్షణ ఇచ్చినట్టు నివేదికలు ఇచ్చి నిధులు డ్రా చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలం మేరకు మంచిర్యాల పోలీసులు నర్సంపేటలో వెంకటేశ్వర్లు, సలీమ్ జాఫర్ల ను పట్టుకుని నిందితులను అరెస్టు చేశామన్నారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారులైన భూపాల్ కు చెందిన సాహిల్, హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్‌లను అరెస్టు చేయాల్సి ఉంది.

## కలెక్టర్ గా సేవ చేశా ఎంపిగా చేస్తా: వెంకట్రామారెడ్డి




మెదక్: కాంగ్రెస్ తప్పుడు హామీలు ఇచ్చిందని, బాండ్ పేపర్ ను చెల్లని కాగితంగా ఆ పార్టీ చేసిందని మెదక్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామారెడ్డి విమర్శలు గుప్పించారు. రైతులను దుఃఖ సాగరంలో నింపింది కాంగ్రెస్ అని, ఒక్క నిమిషం ఆలోచించి ఓటు వేయాలన్నారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కలెక్టరేట్ మీడియా పాయింట్ వద్ద ఆయన ప్రసంగించారు. ఈ రోజు రెండు సెట్లు నామినేషన్ వేశామని, రేపు మరో రెండు సెట్లు వేయబోతున్నామని, గురువారం హరీష్ రావు, ఎమ్మెల్యేలు, అశేష అభిమానుల మధ్య రేపు దాఖలు చేయబోతున్నామని వివరించారు.బిజెపి అభ్యర్థి రఘునందన్ ప్రజలను మోసం చేశారని, ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, నాగలి, ఎడ్లు, నిరుద్యోగ భృతి అని మోసం చేశారని,

ఇప్పుడు మళ్ళీ వస్తున్నారని వెంకట్రామారెడ్డి దుయ్యబట్టారు. దుబ్బాకలో 54 వేల ఓట్లతో ఘోర పరాజయం పాలయ్యారని, దుబ్బాకలో చెల్లని రూపాయి మెదక్ పార్లమెంట్ నియోజవర్గాల్లో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. ప్రజలకు అధికారిగా ఉన్నానని, మరింత సేవ చేసేలా ఎంపిగా మీ ముందుకు వస్తున్నానని, ముగ్గురు అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటు వేయాలని వెంకట్రామారెడ్డి కోరారు. కలెక్టర్ గా ఇక్కడే పని చేశానని, ఎంపిగా పోటీ చేస్తున్నానని, తన అదృష్టంగా భావిస్తున్నానని, కలెక్టర్ ఎంపిగా మీ ముందుకు వస్తున్నారని ఆశీర్వాదించాలని కోరారు. జీవితాంతం మీ సేవలో ఉంటానని, ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద పిల్లలకు విద్య అందిస్తున్నానని, ఫంక్షన్ హాల్లు నిర్మించి ఉచితంగా సదుపాయం కలిపించానని వివరించారు.

## గులాబీలో వర్గ విభేదాలు

వరంగల్, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలో నుంచి కీలక నాయకులు బయటికి వెళ్లిపోతూ బలహీనంగా మారుతున్న సందర్భంలో ఉన్న నాయకుల మధ్య వర్గవిభేదాలు రాజుకుంటున్నాయి. మహబూబాబాద్‌లో సభా వేదిక మీద బీఆర్ఎస్‌లో నెలకొన్న విభేదాలు బయటపడ్డాయి. మహబూబాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్ పై మాలోత్ కవిత పోటీ చేస్తున్నారు. ఆమె సిట్టింగ్ ఎంపీ. మంగళవారం ఆమె నామినేషన్ వేశారు. అనంతరం, నిర్వహించిన ఓ కార్యక్రమంలో పార్టీ నాయకుల మధ్య విభేదాలు వేదిక మీద బయటపడ్డాయి. మాలోత్ కవిత ఈ ఘర్షణను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు.ఎమ్మెల్సీ రవీందర్ రావు వర్గీయులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ల మధ్య చిచ్చు రగిలింది. వేదిక మీది నుంచే శంకర్ నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉండి మరో పార్టీకి సేవ చేయడం మంచిది కాదని మాట్లాడారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దారని కామెంట్ చేశారు. అలాంటివి పునరావృతం కావొద్దని అన్నారు. అలాంటి వారిపై పార్టీ హైకమాండ్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం రేగింది. ఎమ్మెల్సీ రవీందర్ కూడా మైక్ తీసుకుని మాట్లాడారు. దీంతో ఎమ్మెల్సీ రవీందర్ రావు శంకర్ నాయక్‌ను ఉద్దేశించి.. పరిహాసంగా ఉన్నదా? వేదిక మీద ఏం మాట్లాడుతున్నావ్? అని అన్నట్టు తెలిసింది. ఇంతలోనే మాలోత్ కవిత శంకర నాయక్ దగ్గరి నుంచి మైక్ తీసుకుని జై తెలంగాణ అనే నినాదాలు ఇచ్చారు.

## సంపద పంపిణీపై రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టిన దేవగౌడ



బెంగుళూరు: సంపద పంపిణీ అంశంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడతప్పుపట్టారు. ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకుండా రాహుల్ మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను తప్పుపట్టిన ఆయన.. అధికారంలోకి రాలేమని అనుకున్న పార్టీలే అలాంటి హామీలు ఇస్తుంటాయని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని తలకిందులుగా మార్చాలని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. వాళ్లు చేసిన వాగ్దాలను చూస్తే, ఏది చేసైనా అధికారంలోకి రావాలన్న కాంక్ష కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు కనిపిస్తోందని దేవగౌడ తెలిపారు. ఉద్యమం చేయాలన్న కల కుంటున్నాడని, సంపద పంపిణీ గురించి రాహుల్ మాట్లాడుతూ.. ఇద్దరు మాజీ ప్రధానులను ఆయన అవమానించినట్లు దేవగౌడ తెలిపారు. మార్కెట్ సంస్కరణలు చేపట్టి, దేశ సంపదను ఆ ప్రధానులు పెంచారన్నారు. మాజీ ప్రధానులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్.. దేశంలో ఆర్థిక సరళీకరణ తీసుకువచ్చినట్లు చెప్పారు. ఆ ఇద్దరు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలను రాహుల్ గాంధీ రద్దు చేయాలని చూస్తున్నట్లు తెలిపారు.

## తుపాకీ మిస్‌ఫైర్.. ఛాతిలోకి బుల్లెట్ దూసుకెళ్లి డీఎస్పీ మృతి




భద్రాద్రికొత్తగూడెం: సీఆర్పీఎఫ్ క్యాంపులో గన్ మిస్‌ఫైర్ అయి డీఎస్పీస్థాయి అధికారి శేషగిరి మృతి చెందినట్లు తెలుస్తోంది. చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామంలోని క్యాంపులో బుధవారం(ఏప్రిల్24) ఈ ఘటన జరిగింది.పూసుగుప్ప సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో శేషగిరి విధులు నిర్వహిస్తున్నారు.ఛాతిలోకి బుల్లెట్ దూసుకెవెళ్లడంతో శేషగిరిని చికిత్స నిమిత్తం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఇది మిస్‌ఫైరా లేక ఆత్మహత్యనా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. అధికారులు వివరాలు గోప్యంగా ఉంచడంతో ఈ ఘటనపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## ప్రచారంలో ప్రజా సమస్యల ఊసెత్తని మోదీ : ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతల ప్రసంగాలు చూస్తుంటే అసంబద్ధమైన అంశాలను లేవనెత్తడం కనిపిస్తుందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆరోపించారు. ప్రజలకు సంబంధించిన వాస్తవ అంశాలను మరుగునపరిచేందుకు కాషాయ నేతలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కేరళలోని వయనాద్‌లో బుధవారం జరిగిన ర్యాలీలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ



ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలు మీరు ఎదుర్కొనే సమస్యలను ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించడం లేదని దుయ్యబట్టారు.వారు అభివృద్ధి గురించి మాట్లాడరు..ప్రజల సమస్యల గురించి ప్రస్తావించారు..ప్రతి రోజూ ప్రజలకు సంబంధం లేని కొత్త అంశాలను తెరపైకి తీసుకువచ్చి గందరగోళపరుస్తారని ప్రియాంక పేర్కొన్నారు. మీ అభివృద్ధితో సంబంధం లేని, మీ బాగోగులతో సంబంధం లేని అసంబద్ధమైన విషయాలపై మాట్లాడతారని ఆమె ఆరోపించారు.రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ధరల మంట గురించి కాషాయ నేతలు అసలు నోరు మెదపరని మండిపడ్డారు. మీడియా మొత్తం వారు లేవనెత్తే అసంబద్ధ అంశాల చుట్టూ చర్చించేలా చూస్తూ వాటినే ఎన్నికల అంశాలుగా మలిచేందుకు ప్రయత్నిస్తారని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

## ఏప్రిల్ 25 నుంచి రీవెరిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 24 తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫస్ట్ ఇయర్ లో 60.01 మంది ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాలలో ఈసారి కూడా బాలికలు పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి అగ్రస్థానంలో నిలవగా, సెకండియర్ ఫలితాల్లో ములుగు జిల్లా విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందకూడదని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. మే 24వ తేదీ నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.






# పుష్ప 2.. తప్పు తెలిసినట్లుంది!

ఈ రోజుల్లో ఒక సినిమా ఫ్లాప్ అయితే చాలా వరకు మేకర్స్ అంత ఈజీగా దాన్ని యాక్సెప్ట్ చేయదం లేదు. జనాలకు చూడడం రాదు, లేదంటే కావాలని టార్గెట్ చేస్తున్నారు అనడం అలవాటు అయ్యింది. ఎప్పుడైతే మిస్టేక్స్ గురించి తెలుసుకొని ఆ తర్వాత అలా జరగకుండా చూసుకుంటారో వారే ఇండస్ట్రీలో ఎక్కువ కాలం నిలదొక్కుకుంటారు. స్టార్ క్యాస్ట్ లేని చిన్న సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద 100 కోట్లు అందుకున్నాయి అంటే అది ప్రేక్షకుల చలువే. అంతేగాని అప్డేట్స్ వచ్చినప్పుడు వాటికి మంచి రెస్పాన్స్ రాకపోతే కూడా ఏదో ఒక కారణంతో సాకు వెతుక్కుంటే కష్టమే. ఇండస్ట్రీలో ఎంత పెద్ద స్టార్ అయినా కూడా ఆడియెన్స్ కు నచ్చకపోతే దాన్ని ఒప్పుకొని తీరాల్సిందే. ఇక ఈ విషయంలో పుష్ప 2 మేకర్స్ కూడా ఇటీవల కాస్త గట్టిగానే ఆలోచించినట్లుగా తెలుస్తోంది. ఎందుకంటే రీసెంట్ గా పుష్ప 2 కి సంబంధించిన స్పెషల్ టీజర్ విడుదల చేయగా దానికి అనుకున్నంత స్థాయిలో రెస్పాన్స్ అయితే రాలేదు. ఫ్యాన్స్ కు అయితే మంచి కిక్ ఇచ్చింది. కానీ సినిమా వెయ్యి కోట్ల టార్గెట్ ను అందుకోవాలి అనే ఆలోచన ఉన్నప్పుడు ఈ రేంజ్ లో హైప్ అయితే సరిపోదు. ఇంకా అంతకుమించి అనేలా అప్డేట్స్ ఇంపాక్ట్ చూపించాలి. అప్పుడే సినిమా ఎక్కువ రెస్పాన్స్ ఉంటుంది. ఇక ఆ విషయం గురించి ఎక్కువగా ఆలోచించిన అల్లు అర్జున్ సుకుమార్ కంటే ఒక అడుగు ముందుకు వేసి అప్డేట్స్ విషయంలో తను ప్రమేయం ఎక్కువగా ఉండేలా చూసుకుంటున్నట్లుగా అర్థమవుతుంది. టీజర్ కు మిక్స్ డ్ టాక్ వచ్చింది కాబట్టి అసలు ఆయుధాలను బయటకు తీయాలి అని ఆలోచనలో ఉన్నారు. ముందుగా సాంగ్స్ తో పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయాలని అనుకుంటున్నారు. ఈ రోజుల్లో ఎలాంటి సినిమా అయినా సరే ముందుగా సాంగ్స్ తో మంచి బజ్ క్రియేట్ చేయగలిగితే ఆ తర్వాత ఎలాంటి అప్డేట్ వచ్చినా వాటి చుట్టూ పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అవుతూ ఉంటాయి. ఆ ఫార్మాట్లోనే ఇంతకుముందు అల.. వైకుంఠపురములో.. పుష్ప 1 విషయంలో బన్నీ ఇలానే ఆలోచించాడు. సాంగ్స్ అనేవి ఏప్పుడు వినిపిస్తూ ఉండాలి. అప్పుడే సినిమాలకు మంచి బజ్ క్రియేట్ అవుతుంది. ఇక నెక్స్ట్ పోస్టర్స్ టీజర్ అని కాకుండా తొందరగానే సాంగ్స్ విడుదల చేయాలని నిర్మాణ సంస్థకు ఇటీవల సూచించాడట. దీంతో దేవిశ్రీప్రసాద్ కంపోజ్ చేసిన మొదటి పాటను విడుదల చేయడానికి పుష్ప టీమ్ నిర్ణయించుకుంది. ఇక ఫస్ట్ సాంగ్ క్లిక్కయితే తర్వాత వచ్చే అప్డేట్స్ కూడా ఎంతో కొంత ఇంపాక్ట్ క్రియేట్ చేయగలుగుతాయి. ఈ సినిమాలో మొత్తం 5 పాటలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక సాంగ్ ప్రోమోలతో కూడా మంచి బజ్ క్రియేట్ చేయాలని అనుకుంటున్నారు. మరి అల్లు అర్జున్ ప్రణాళికలు ఈసారి ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయో చూడాలి. ఏది ఏమైనా అల్లు అర్జున్ సినిమా ప్రమోషన్ లో తను కూడా బాధ్యతను తీసుకొని సలహాలు సూచనలు ఇస్తున్నట్లు అర్థమవుతుంది.




# హీరోల వల్లే రూ.300 కోట్ల భయాలు!



ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద 200 కోట్లు 300 కోట్లు కలెక్షన్స్ వచ్చాయి అంటే అందరి ఫోకస్ బాలీవుడ్ పైన ఎక్కువగా ఉండేది. అక్కడే అగ్ర హీరోలు మొదట 500 కోట్ల వరకు బిజినెస్ చేసేలా టార్గెట్స్ పెంచుకుంటూ వచ్చారు. అయితే ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు కూడా అంతకుమించి అనేలా బిజినెస్ స్థాయిని పెంచుతున్నారు. ఒక విధంగా ఇది మంచిదే అయినప్పటికీ కూడా ఆ సంఖ్య మాత్రం ప్రతీ సినిమాకు మరింత ఎక్కువగా పెరుగుతుంది. బాహుబలి నుంచి అసలు బిగ్ హీరోల సినిమాల బడ్జెట్స్ రెమ్యునరేషన్స్ ఏ మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా ప్రభాస్ సినిమాల బడ్జెట్ లెక్కలు అతని పారితోషకంతో కలిపి చాలా ఎక్కువ స్థాయిలో పెరిగిపోతున్నాయి. సినిమా సక్సెస్ అయితే పర్వాలేదు కానీ ఏమాత్రం యావరేజ్ టాక్ వచ్చినా కూడా నిర్మాతలు పైన లేదా బయ్యర్లపైన ఆ ప్రభావం గట్టిగానే పడుతుంది. ంశ్రీబనీ ఖీవజీట - దుకాణం మీ ఇంట్లోనా? మా ఇంట్లోనా? అయితే ఇప్పుడు ప్రభాస్ రెమ్యునరేషన్ దాదాపు 200 కోట్లకు టచ్ అవుతోంది. దీంతో రాబోయే రోజుల్లో అతని సినిమాల బడ్జెట్ 500 కోట్లకు చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. తర్వాత అల్లు అర్జున్ కూడా అత్యధిక స్థాయిలో పారితోషకం తీసుకున్న సౌత్ హీరోగా రికార్డును క్రియేట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. పుష్ప సెకండ్ పార్ట్ సినిమాతో కూడా అతని ఆదాయం 120 కోట్లు దాటే అవకాశం కనిపిస్తోంది. లాభాల్లో వాటా అందుకునే విధంగా డీల్స్ సెట్ చేసుకోబోతున్న బన్నీ దాదాపు ఒక్కో సినిమా ద్వారా 130 కోట్ల వరకు సంపాదించుకునేలా అడుగులు వేస్తూ ఉన్నాడు. ఇక రాబోయే అతని సినిమాల బడ్జెట్ ఈజీగా 300 కోట్లకు పైగానే ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక రామ్ చరణ్ తేజ్ లైనప్ లో పెట్టిన సినిమాలకు రెమ్యునరేషన్ ఇప్పటివరకు 100 కోట్ల దాటలేదు. కానీ బుచ్చిబాబు సినిమా తర్వాత సుకుమార్ తో చేయబోయే సినిమాకు మాత్రం అతని పారిపోషకం కూడా 130 కోట్లను టచ్ చేసే అవకాశం ఉంది. దీంతో ఆ సినిమా బడ్జెట్ కూడా 350 కోట్లు రేంజ్ లోనే ఉండే అవకాశం ఉంది. జూనియర్ ఎన్టీఆర్ సైతం ఇదే బాటలో అడుగులు వేస్తూ ఉన్నాడు. దేవర ఏ మాత్రం హిట్ అయినా కూడా అతని తర్వాత సినిమాల బడ్జెట్ అమాంతం పెరిగిపోతాయి. దీంతో పారితోషకం లెక్క కూడా 100 కోట్లు దాటుతుంది. మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో చేస్తున్న సినిమాకు అసలే 1500 కోట్ల బడ్జెట్ అంటున్నారు. ఇక అతని పారితోషకం లెక్క ఆ తరువాత 250 కోట్లు దాటిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఇక ఆ తరువాత సినిమాల బడ్జెట్ అనేది ఎలా ఉంటుందో ఊహలకు కూడా అందడం లేదు. ంశ్రీబనీ ఖీవజీట - ఫోటో స్టోరీ : ఈషా పాప...కొంచెం కొత్తగా! మొన్నటి వరకు ఈ స్టార్ హీరోల సినిమాల బడ్జెట్స్ 150 కోట్లు లేదా 200 కోట్ల కంటే తక్కువగానే ఉండేవి. ఇక ఇప్పుడు మార్కెట్ పరిధి పెరగడంతో పారితోషకాలు పెరుగుతున్నాయి. దీంతో సినిమా టోటల్ బడ్జెట్ ఈజీగా 300 కోట్లు లేదంటే 400 కోట్లు దాటుతోంది. వీరిని చూసి హీరోయిన్స్ సైతం మాకెందుకు తక్కువ ఇస్తారు అనే విధంగా వారి జీతాలు కూడా పెంచుతున్నారు. ఇక మరి కొంతమంది ప్రముఖ ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కూడా తామెందుకు తగ్గాలి అనేలా నిర్మాతలను గట్టిగానే డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అగ్ర హీరోలతో సినిమా అంటే ఇప్పుడు మినిమమ్ 300 కోట్లు దాటాల్సిందే అనేలా కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్: 9 మీరు విస్మరించకూడని ప్రారంభ సంకేతాలు, లక్షణాలు, నివారణ




భారతదేశంలో ప్రతి ఐదుగురు మహిళలలో ఒకరు పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్) తో బాధపడుతున్నారు.. పాలిసిస్టిక్ ఓవేరియన్ సింద్రోమ్ (పిసిఒఎస్) అనేది మహిళల్లో సాధారణ హార్మోన్ల అసమతుల్యత సమస్య. దీని బాధితులు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మహిళలు ఉన్నారు. ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో ఐదుగురిలో ఒకరు పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్) బారిన పడుతున్నారు. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్) అనేది బాలికలు మరియు మహిళలలో ప్రజారోగ్య సమస్య, దీనికి జాగ్రత్తగా అంచనా వేయడం, సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మరియు తగిన చికిత్స అవసరం.ఇది అలాంటి పరిస్థితి. ఇందులో అండాశయాలలో చిన్న పూతల ఏర్పడతాయి. స్త్రీలలో, ఆడ హార్మోన్లకు బదులుగా, మగ హార్మోన్లను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. అదనంగా, స్త్రీలు గర్భం ధరించడంలో మరియు గర్భధారణలో చాలా సమస్యలను ఎదుర్కొంటారు. ఇంకా..సరైన సమయంలో రోగ నిర్ధారణ చేయకపోతే, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఆందోళన మరియు నిరాశ, స్లీప్ అప్నియా, గుండెపోటు, డయాబెటిస్ మరియు ఎండోమెట్రియల్, గర్భాశయం మరియు రొమ్ము క్యాన్సర్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు పిసిఒఎస్ మహిళలను హాని చేస్తుంది. మీరు అకస్మాత్తుగా కొవ్వు రావడం ప్రారంభిస్తే, మీరు ఈ వ్యాధికి ప్రత్యక్ష ఆహ్వానం ఇస్తున్నారు. ఎందుకంటే ఈస్ట్రోజెన్ హార్మోన్ పరిమాణం పెరగడం వల్ల ఎక్కువ కొవ్వు వస్తుంది. అందువల్ల, మీరు రోజువారీ వ్యాయామం మరియు మంచి ఆరోగ్యకరమైన ఎత్తుతో ఈ సమస్యను వదిలించుకోవచ్చు. పిసిఒఎస్ లక్షణాలు మరియు ఈ వ్యాధిని నివారించే మార్గాల గురించి మరియు వైద్యుల అభిప్రాయం కూడా తెలుసుకోండి.ఖఅూా లేదా ఖఅూఆ అంటే ఏమిటిఖఅూా లేదా ఖఅూఆ అంటే ఏమిటిపిసిఒడి / పిసిఒఎస్: మహిళల ముఖం మీద మొటిమలు మరియు వెంట్రుకలు ప్రస్తుతం ఒక సాధారణ సమస్యగా మారాయి, ఇది సమాజంలో సిగ్గును ఎదుర్కోవడంతో పాటు మానసిక ఒత్తిడి మరియు నిరాశకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యను పాలిసిస్టిక్ ఓవేరియన్ సింద్రోమ్ అంటారు, ఇది సరైన చికిత్స పొందడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ వాస్తవానికి జీవక్రియ, హార్మోన్ల మరియు మానసిక సాంఘిక వ్యాధి, దీనిని నిర్వహించవచ్చు, కానీ జాగ్రత్త తీసుకోకపోవడం రోగి జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో ఐదుగురు వయోజన మహిళలలో ఒకరు మరియు ఐదుగురు యువకులలో ఇద్దరు పిసిఒఎస్‌తో బాధపడుతున్నారు. మొటిమలు మరియు హిర్సుటిజం పిసిఒడి లక్షణాల యొక్క చెత్త లక్షణాలు.పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్): పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్):పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్): పిసిఒఎస్‌లో ఇన్సులిన్ స్థాయిలు కూడా సాధారణ స్థాయిల కంటే ఎక్కువగా పెరుగుతాయిపిసిఒఎస్- పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్) కారణాలు ఏమిటి)పిసిఒఎస్- పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పిసిఒఎస్) కారణాలు ఏమిటి)ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన ఆహార విధానం మరియు నిశ్చల జీవితం ఈ పరిస్థితికి ప్రధాన ప్రమాద కారకాలుగా మారాయి. పిసిఒఎస్‌లో ఇన్సులిన్ స్థాయిలు కూడా సాధారణం కంటే ఎక్కువ స్థాయికి పెరుగుతాయి, ఇది బరువు పెరగడానికి మరియు ఇతర సమస్యలకు కారణమవుతుంది. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ యొక్క లక్షణాలుపాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ యొక్క లక్షణాలుపిసిఒఎస్ యొక్క ప్రధాన లక్షణం హైపరాండ్రోజనిజం, అంటే ఆడవారి శరీరంలో అధిక స్థాయిలో ఆండ్రోజెన్లు (పురుషుల లైంగిక హార్మోన్లు, టెస్టోస్టెరాన్ వంటివి). ఈ పరిస్థితిలో, స్త్రీ ముఖం మీద జుట్టు వస్తుంది.మీరు విస్మరించకూడని ఖఅూా యొక్క మొదటి సంకేతాలు1. సందేహం లేకుండా క్రమరహిత పీరియడ్స్ ఖఅూా యొక్క మొదటి సంకేతం. క్రమరహిత రుతుచక్రం 21 రోజుల కంటే ముందు మరియు తరువాత పెద్దలలో 35 రోజుల కంటే మరియు యువ టీనేజ్‌లో 45 రోజుల కంటే ఎక్కువ కాలం వస్తుంది, ఇది ఖఅూా యొక్క సంకేతం కావచ్చు.

## ప్రభాస్ పక్కన ఈమె సెట్ అయ్యేనా..?

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో జోరు మీదున్నాడు. ఇప్పటికే కల్కి సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. మరో వైపు మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమా ను చేస్తున్నాడు. ఇప్పటికే సలార్ 2 కూడా ప్రారంభం అయ్యింది. ఈ సమయంలోనే హను రాఘవపూడి దర్శకత్వంలో సినిమాకు ప్రభాస్ ఓకే చెప్పాడు. కల్కి సినిమాలో ప్రభాస్ కు జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ దీపికా పదుకునే మరియు దిశా పటానీ లు జోడీగా నటించిన విషయం తెల్సిందే. ఇక రాజాసాబ్ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ తో పాటు మరో హీరోయిన్ నటిస్తోంది. సలార్ 2 లో శృతి హాసన్ తో పాటు మరో బాలీవుడ్ హీరోయిన్ నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో ప్రభాస్ కు జోడీగా ఎవరు నటిస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ప్రభాస్ కు జోడీగా అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి సినిమాల్లో హీరోయిన్ పాత్రకు ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. నటనకు ఆస్కారం ఉండే విధంగా హీరోయిన్స్ పాత్రలను దర్శకుడు క్రియేట్ చేస్తాడు. కనుక జాన్వీ కపూర్ కి ఈ సినిమా కచ్చితంగా మంచి ఆఫర్ అనడంలో సందేహం లేదు. ంఅయితే ప్రభాస్ కు జోడీగా జాన్వీ కపూర్ ఎంత వరకు సెట్ అయ్యేను అనేది కొందరు వ్యక్తపర్చుతున్న అనుమానం. ప్రభాస్ హైట్ మరియు ఇతర విషయాల కారణంగా జాన్వీ కపూర్ కాస్త చిన్నగా అవుతుందేమో అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కథ మరియు పాత్ర సెట్ అయితే జోడీ గురించి పెద్దగా అనుమానం అక్కర్లేదు. దర్శకుడు హను రాఘవపూడి పాత్రలకు తగ్గట్లుగా నటీనటులను ఎంపిక చేయడంలో సిద్ధహస్తుడు. సీతారామం సినిమాలోని హీరోయిన్ పాత్రకు ఆయన ఎంపిక ఎంతటి మంచి పేరు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక వేళ ప్రభాస్ కి జోడీగా జాన్వీ వార్తలు నిజం అన్ని విధాలుగా బాగానే ఉంటుంది అనేది కొందరి అభిప్రాయం.



# టీ20 వరల్డ్‌కప్ జట్టు ఇదే.. హార్దిక్‌కు నో ప్లేస్.. ఓ అనూహ్య ఎంపిక..!

ఈ ఏడాది జూన్ 1 నుంచి ప్రారంభంకానున్న టీ20 ప్రపంచకప్ కోసం విశ్లేషకులు, మాజీలు తమతమ ఫేవరెట్ జట్లను ప్రకటిస్తున్నారు. పలానా జట్టులో పలాన ఆటగాడు తుది జట్టులో ఉండాలని ఇప్పటి నుంచి అంచనాలు మొదలయ్యాయి.తాజాగా టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌ను (భారత్) ప్రకటించాడు.సెహ్వాగ్ ఫేవరెట్ జట్టులో అందరూ ఊహించిన చాలామంది ఆటగాళ్లు ఉన్నారు. రోహిత్, కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా.. ఇలా మెజర్టీ శాతం అంచనా వేస్తున్న ఆటగాళ్లు సెహ్వాగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్నారు. అయితే సెహ్వాగ్ ఫేవరెట్ ఎలెవెన్‌లో అందరి అంచనాలకు విరుద్ధంగా ఒక్క ఆటగాడికి మాత్రం చోటు దక్కలేదు. అతడే హార్దిక్ పాండ్యా.కొందరు హార్దిక్‌కు టీ20 వరల్డ్‌కప్ జట్టులో చోటు కష్టమని అంటున్నప్పటికీ భారత సెలెక్టర్లు హార్దిక్‌కు మొండిచెయ్యి చూపించేంత పెద్ద సాహసం చేయకపోవచ్చని అంచనా. అయితే సెహ్వాగ్ మాత్రం ఎవరి అభిమతంతో తనకు పనిలేదన్నట్లు తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో హార్దిక్‌కు అవకాశం ఇవ్వలేదు.తన ఫేవరెట్ టీమిండియాలో హార్దిక్‌కు చోటివ్వని సెహ్వాగ్ ఓ అనూహ్య ఎంపిక చేసుకున్నాడు. అతడే సందీప్ శర్మ. తాజాగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సందీప్ రాజస్థాన్ తరఫున ఆడుతూ ఇరగదీశాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సందీప్ 4 ఓవర్లలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.కేవలం ఇదొక్క ప్రదర్శన కారణంగానే సెహ్వాగ్ సందీప్‌కు తన జట్టులో చోటు ఇచ్చి ఉండడు. సందీప్‌కు స్లాగ్ ఓవర్స్‌లో మంచి రికార్డు ఉంది. కీలక సమయాల్లో సందీప్ అద్భుతమైన స్లో యార్కర్లు వేసి ప్రత్యర్థులను ఇరుకున? పెట్టాడు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకునే సెహ్వాగ్ సందీప్‌కు తన జట్టులో చోటు కల్పించి ఉ ంటాడు.సెహ్వాగ్ తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్, చహల్ లాంటి ఆటగాళ్లకు చోటు కల్పించలేకపోయాడు. సమీకరణల దృష్ట్యా వీరికి అవకాశం దక్కి ఉండకపోవచ్చు.టీ20 వరల్డ్‌కప్ కోసం సెహ్వాగ్ ఫేవరెట్ ప్లేయింగ్ ఎవెలెన్ (టీమిండియా)..రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రింకు సింగ్ లేదా శివమ్ దూబే, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, సందీప్ శర్మ




# ఫీల్డ్ అంపైర్ల పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సిద్ధూ

క్రికెట్‌లో టెక్నాలజీ రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ఫీల్డ్ అంపైర్ల పాత్రపై టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.టెక్నాలజీ ఉపయోగించి 90 శాతం నిర్ణయాలు థర్డ్ అంపైర్లు తీసుకుంటుంటే ఫీల్డ్ అంపైర్లు నామమాత్రంగా మారారని అన్నాడు. ఫీల్డ్ అంపైర్ అంటే ప్రతి నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు వదిలేయడం కాదని తెలిపాడు.ఫీల్డ్ అంపైర్లు విచక్షణ ఉపయోగించి సొంత నిర్ణయాలు తీసుకుంటేనే క్రికెట్‌కు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డాడు. ప్రతి విషయాన్ని థర్డ్ అంపైరే తీసుకోవాల్సి వస్తే ఫీల్డ్ అంపైర్ అవసరమే లేదన్నాడు. ఇటీవల కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి సంఘటనను దృష్టిలో పెట్టుకుని సిద్ధూ ఈ మేరకు వ్యాఖ్యానించాడు. ఆ మ్యాచ్‌లో హర్షిత్ రాణా బౌలింగ్‌లో నడుము కంటే ఎత్తులో వచ్చిన ఫుల్ టాస్ బంతికి కోహ్లి ఔటయ్యాడు.

శ్రీ ప్రస్థానం

గురువారం
25-04-2024

## పాఠశాలలకు వేసవి కాలం సెలవులు ప్రారంభం

ఉత్తర్వులు జారీచేసిన విద్యాధికారులు

ఏప్రిల్ 24 నుండి జూన్ 12 వరకు వేసవి కాలం సెలవులు

వేసవి కాలంలో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు?

విద్యాశాఖ అధికారులు




మెదక్ ప్రతినిధి భరత్ (ప్రస్థానం న్యూస్):-రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలకు బుధవారం నుండి వేసవి కాలం సెలవులు ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 23వ తేదీతో పాఠశాలల పనిదినం ముగిసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు బుధవారం నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు దాదాపు 50 రోజుల పాటు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించింది. అన్ని రకాల మేనేజ్‌మెంట్ల పరిధిలోని స్కూళ్లకు బుధవారం నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సెలవుల అనంతరం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి తెరచుకోనున్నాయి. మరోవైపు తెలంగాణలోనూ ఏప్రిల్ 23వ తేదీతో చివరి పనిదినం ముగిసింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు వేసవి సెలవులు ప్రారంభం.

## జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా సురేష్ సెట్కార్ నామినేషన్ పత్రాలను అందజేశారు......



ఆందోల్ (శ్రీ ప్రస్థానం న్యూస్):-జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా సురేష్ షెట్కార్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను బుధవారం దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు , శాసనసభ్యులు మదన్ మోహన్ రావు గారు, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డిగార్లు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల సమస్యలను గుర్తించాలి

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సమస్యల పై దృష్టి పెట్టాలి

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు విన్నవింపు

ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి నరసింహా చారి



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును బుధవారం తన నివాసంలో కలిసి విశ్వకర్మల సమస్యలు తెలియచేసి విశ్వర్మలకోసం ప్రతి సమావేశాల్లో మాట్లాడాలి అని తెలియజేసిన ఓం విశ్వకర్మ టివీ ఛానల్ “ఎండీ” కొండోజు నర్శింహాచారి. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మీ విశ్వకర్మల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి మీ సమస్యలను తప్పక పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించిన నీలం మధు. ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్తున్నాను తప్పకుండా విశ్వకర్మల కొరకూ చర్చించి ప్రతి మీటింగులో విశ్వకర్మల సమస్యలపైన మాట్లాడుతాను అని హామీ ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో , నాగారాజు చారి, గోవింద్ చారి, శ్రావణ్ చారి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):- పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం మెదక్ కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ కి ఆయన తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



# ఇద్దరు మంత్రులకు సవాల్ గా రెండు సీట్లు

భువనగిరి,నల్లగొండల్లో గెలుపు అనివార్యం

గట్టిగా కృషి చేస్తున్న ఉత్తమ్, కోమటిరెడ్డి





నల్లగొండ,ఏప్రిల్24(:నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ అగ్ర నేతలకు సవాల్ గా మారాయి. ముఖ్యంగా ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఈ రెండు సీట్లు సవాల్ లాంటివే. గెలవడంతో పాటు, మెజార్టీ సాధిస్తేనే వీరికి గౌరవం దక్కుతుంది. ఇక్కడ పార్టీల మధ్య జరుగుతున్న పోటీ కంటే నల్గొండ వర్సెస్ భువనగిరి మధ్య జరుగుతున్న పోటీగానే కాంగ్రెస్ భావిస్తోంది. ఇద్దరు జిల్లా మంత్రులు, ఇన్ చార్జి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధిస్తామని శపథం చేయడం ఆసక్తికరంగా మారింది. రెండుచోట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తామని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రెండుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ పోటీనే కాదని, నల్గొండ కాంగ్రెస్, భువనగిరి కాంగ్రెస్ మధ్య జరుగుతున్న యుద్ధమని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నాలుగు లక్షల మెజార్టీ సాధిస్తామని అంటున్నారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా జిల్లా అగ్రనేతలు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో నల్గొండ ఎంపీ సెగ్మెంట్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అదే స్పీడ్‌తో మెజార్టీ కూడా సాధించి తీరుతామని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి పనిచేస్తున్నారు. దివంగత ఎంపీ రావి నారాయణరెడ్డికి వచ్చిన రికార్డు మెజార్టీని బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నల్గొండ, భువనగిరి ఎంపీ సెగ్మెంట్ల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో 12 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరంతా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించారు. దీంతో ఎంపీ ఎన్నికల్లో నాలుగు లక్షల మెజార్టీ వస్తదనే ధీమాతో ఉన్నారు. 1952లో సార్వత్రిక ఎన్నికల్లో రావి నారాయణరెడ్డికి 2,72,280 మెజార్టీ వచ్చింది. ఈయన భువనగిరి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఈ ఎన్నికల్లో దేశంలో నెహ్రూకు వచ్చిన మెజార్టీ కంటే రావి నారాయణకు వచ్చిన మెజార్టే ఎక్కువ. ఆ తర్వాత మళ్లీ 2009లో నల్గొండ ఎంపీ సెగ్మెంట్‌లో గుత్తా సుఖేందర్?రెడ్డికి 1,52,982 ఓట్ల మెజార్టీ రాగా, 2014 లో 1,93,156 ఓట్ల మెజార్టీ వచ్చింది. రెండు ఎంపీ సీట్లను కాంగ్రెస్ సీనియర్లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రెండుచోట్ల సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితులు కావడం ఒక ఎత్తయితే, సీఎంతో జిల్లా నేతలకు ఉన్న విభేదాలు కూడా ఈ ఎన్నికల్లో తుడిచిపెట్టుకు పోయాయి. అందరూ ఐక్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపైనే దృష్టి పెట్టారు. నల్గొండకు మించి భువనగిరి అభ్యర్థి 3 లక్షల మెజార్టీ సాధిస్తే యాదాద్రి టెంపుల్ పేరును మళ్లీ యాదిరిగుట్టగా మారుస్తానని, మూసీ ప్రక్షాళన చేస్తామని, గంధమల్ల, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులు పూర్తిచేస్తామని సీఎం రేవంత్ ఇటీవలే హామీ ఇచ్చారు. అంతేకాకుండా నల్గొండలో ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించేందుకు శ్రీశైలం సొరంగ మార్గం పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ క్రమంలో విపక్ష బిఆర్ఎస్‌కు సవాళ్లు విసరుతూ ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని అంటున్నారు.

# ఊపందుకున్న నామినేషన్ల ఘట్టం



నేటితో ముగియనున్న గడువు

మెదక్,జహీరాబాద్‌లలో బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

హైదరాబాద్,ఏప్రిల్24: ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగియనుంది. దీంతో అభ్యర్థులు నామినేషన్లు వేసే పనిలో పడ్డారు. కొందరు మరోమారు సెట్లను సమర్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే నెల 13న పోలింగ్ జరగనుండటంతో.. నామినేషన్‌ల పక్రియ కొనసాగుతున్నది. ఈ నెల 18 మొదలైన నామినేషన్‌లకు రేపటితో గడువు ముగియనుంది. గడువు ఒక్కరోజే ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు దాఖలవుతున్నాయి. బుధవారం మెదక్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి సెట్ 1 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్, బీఆర్ఎస్ నేత పుష్ప నాగేష్ యాదవ్ ఉన్నారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన గాలి అనిల్ కుమార్.. ఎన్నిలక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అనిల్ కుమార్ వెంట బీఆర్ఎస్ కీలక నేత, రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, వెంకట్రామ్ రెడ్డి బుధవారం ఉదయం నంగునూర్ మండలం, కొనాయి పల్లి వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాలను కొనాయిపల్లి ఆలయంలో పెట్టీ ప్రత్యేక పూజలు చేశామని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజల కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రజల సేవకు అంకితం అవుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలు అమలు చేస్తానని, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న దేవుడిపై సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్న.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. రూ. 100 కోట్లతో ఫంక్షన్ హాల్, పేదలకు విద్య అందిస్తామన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తానని వెంకట్రామ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కలెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు రావడం అదృష్టమని వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే తాను మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. కలెక్టర్‌గా మెదక్ ఉమ్మడి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఇకపై రాజకీయాల్లోనూ పేదలకు సేవ చేస్తానని వెంకట్రామ్ రెడ్డి ప్రకటించారు.

# పాయకరావు పేటలో పాగా వేసేదెవరో

అనితకు సెంటిమెంట్ కలసి వచ్చేనా?

అనకాపల్లి,ఏప్రిల్24: అనకాపల్లి జిల్లా పాయకరావు పేట బరిలో దిగిన తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక్కడి నుంచి ఒకసారి గెలిచిన వారు మళ్లీ గెలవరన్న సెంటిమెంట్ ఉంది. దీంతో అనిత గెలుస్తుందా లేదా అన్న చర్చ మొదలయ్యింది. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున కంబాల జోగులు బరిలో ఉండగా.. కూటమి తరఫున వంగలపూడి అనిత పోటీ చేస్తున్నారు. ఆమె చరిత్ర తిరగరాస్తారా అన్నది చూడాలి. కాగా.. అనిత 2014 ఎన్నికల్లో ఇక్కడ్నుంచి 2,828 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక జోగులు ఈ నియోజకవర్గం నుంచి ఒక్కసారి పోటీ చేయలేదు.. ఇదే తొలిసారి. అయితే.. 2004లో పాలకొండ, 2014 ఎన్నికల్లో రాజాం నుంచి, 2019లో కూడా రాజాం నుంచి పోటీచేసి మొత్తం మూడుసార్లు అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఈ ఎన్నికల్లో పాయకరావుపేటకు వైసీపీ హైకమాండ్ ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న జోగులు గెలుస్తారా..? లేకుంటే ఇదివరకే ఒకసారి గెలిచిన అనిత గెలుస్తారా..? అనేది చూడాలి. అయితే.. ఒక్కసారి ఓడితే.. మళ్లీ గెలవడం కష్టమేనన్న హడావుడితో అటు వైసీపీలో.. ఇటు కూటమిలోనూ టెన్షన్ మొదలైంది. పాయకరావుపేట నియోజకవర్గంలో పోటీ చేసినవారు ఒకసారి ఓడిపోతే ఇక అంతే సంగతులన్న ప్రచారం ఉంది. రెండోమారు మళ్లీ గెలిచిన సందర్భాలు లేవు. గంటెల సుమన, చెంగల వెంకట్రావు, కాకర నూకరాజు పాయకరావుపేట నుంచి పలుమార్లు పోటీ చేశారు. అయితే ముగ్గురూ ఒకసారి ఓడిపోయిన తరువాత ఎన్నిసార్లు పోటీ చేసినా తిరిగి గెలవలేదు. 1983 ఎన్నికల్లో టీడీపీ తరఫున తొలిసారిగా గెలుపొందిన గంటెల సుమన ఆ తరువాత నాదెండ్ల భాస్కరరావుకు మద్దతు తెలిపి టీడీపీకి దూరమయ్యారు. అనంతరం 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కాకర నూకరాజు మొదటిసారి పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 1989, 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కాకర నూకరాజుకి ప్రత్యర్థిగా, అదేవిధంగా 1999లో టీడీపీ తరఫున తొలిసారిగా పోటీ చేసిన చెంగల వెంకట్రావుకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ (అనీనిణసఃబబ) తరఫున గంటెల సుమన పోటీ చేసి...ఆ మూడు ఎన్నికల్లోనూ వరుసగా ఓటమి పాలయ్యారు. 1999 ఎన్నికల్లో అన్న తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన కాకర నూకరాజు మూడో స్థానంలో నిలిచారు. అదేవిధంగా 2004లో టీడీపీ తరఫున చెంగల వెంకట్రావు రెండోసారి పోటీ చేయగా.. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఎ.విజయరావుతో పాటు ఇండిపెండెంట్‌గా పోటీలో నిలుచున్న గంటెల సుమన ఓటమిపాలయ్యారు. 2009లో టీడీపీ తరఫున మూడోసారి బరిలోకి దిగిన చెంగల వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల బాబూరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత 2012 ఉప ఎన్నికలో వైసీపీ తరఫున పోటీ చేసిన గొల్ల బాబూరావు విజయం సాధించగా టీడీపీ టికెట్టుపై పోటీచేసిన చెంగల వెంకట్రావు, కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన గంటెల సుమన ఓటమిపాలయ్యారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీచేసిన చెంగల వెంకట్రావు ఓటమి చెందారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం తరలించే వారిపై ప్రత్యేక నిఘా

అనుమతి లేకుండా డబ్బు, నగలు తరలిస్తే సంబంధిత పత్రాలు సమకూర్చాలి

ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీలు

ఎస్సై రంజిత్ రెడ్డి



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):- ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. కౌడిపల్లి మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలను ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బుధవారము ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా డబ్బులు, నగలు, తరలిస్తే దానికి సంబంధించిన పత్రాలను తమతో ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. వాహనాల తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని అన్నారు. తనిఖీలో భాగంగా ఎస్సై రంజిత్ రెడ్డి తో పాటు ఆంజనేయులు, సజ్జత్, ఇలియాస్ అలీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మోడీ వ్యాఖ్యలు

అవి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్

కరీంనగర్,ఏప్రిల్24: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని కరీంనగర్ ఎంపి అభ్యర్థి వినోద్ కుమార్ మండిపడ్డారు. మోదీ ప్రధానమంత్రిగా మత వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మోదీ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిపై అనర్హత వేటు వేయాలన్నారు. ఇందిరాగాంధీ హయాంలో కూడా 'ఇందిర అంటే ఇండియా.. ఇండియా అంటే ఇందిరా' అనుకున్నారని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బోయినపల్లి వినోద్ కుమార్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం రోజూ రెండు పూటలా ఆయన ప్రచారం కొనసాగుతోంది. బుధవారం ఉదయాన్నే వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌తో వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కరీంనగర్ ప్రజలు గతంలో బండి సంజయ్‌కి బావోద్వేగంతో ఓట్లు వేశారని, ఐదేళ్లు ఎంపీగా ఉండి ఆయన ఐదు రూపాయలు కూడా తేలేదని వినోద్‌కుమార్ విమర్శించారు. అందుకే నియోజకవర్గ ప్రజలు ఈసారి సంజయ్‌కు ఓటు వేయొద్దని నిర్ణయించుకున్నారని చెప్పారు. గర్భిణులకు పాలు, గుడ్లు ఇస్తున్నామని బీజేపీ వాళ్లు పోస్టర్‌లు వేసుకున్నారని, ఆ పథకం జవహర్‌లాల్ నెహ్రూ అంగన్‌వాడీల ద్వారా అమలు చేసినప్పటి నుంచే ఉందని అన్నారు. వంద రోజుల ఉపాధి హామీ పనులకు నిధులు ఇస్తున్నామని చెబుతున్నారని, దాని గురించి మన చట్టంలోనే ఉందని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిచి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి తెలంగాణ సమస్యలపై 553 సార్లు ప్రశ్నలు అడిగానని, కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వే లైన్ సిరిసిల్ల వరకు తీసుకువచ్చానని, జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చా నని చెప్పారు. బండి సంజయ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు కనీసం ఒక నవోదయ పాఠశాల కూడా తేలేదని వినోద్ విమర్శించారు. తన హయాంలో కరీంనగర్‌కు రూ.1000 కోట్ల నిధులు తెచ్చినట్లు తెలిపారు. తనను పార్లమెంటుకు పంపితే తెలంగాణ ప్రజల గొంతుకై వినిపిస్తానని ఆయన చెప్పారు. గోదావరి జలాలను అచ్చంపల్లి ద్వారా తమిళనాడు తరలిస్తాం అంటున్నారని, దాంతో మనకు అన్యాయం జరుగుతుందని అన్నారు. తాను మట్టి పనికైనా మన ఊరి వాడిగా ఉంటానని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి పనిచేసే తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## బిజెపి, బిఆర్ఎస్‌లకు డిపాజిట్లు రావు

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ గెలవాలి

మంత్రి ఉత్తమ్ పిలుపు

నల్లగొండ,ఏప్రిల్24:పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ఉండదన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీని నల్లగొండ పార్లమెంట్ నుంచి రఘువీర్‌కు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ఇండియా కూటమి గెలుపు చరిత్రాత్మక అవసరమన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ వారి ఆదాయాన్ని తగ్గించారని ఆరోపించారు. బీజేపీ వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎన్నికల తర్వాత కొత్త రేషనకార్డులు ఇస్తామన్నారు. సాగర్‌లో

35 వేల ఎకరాలు ఎత్తిపోతల ద్వారా సాగవుతుందని వాటి పూర్తి మరమ్మతు బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నెల్లికల్లు ఎత్తిపోతలను రూ.200 కోట్లతో రెండేళ్లలో పూర్తి చేసి ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు లక్షల ఎకరాలకు, సాగర్ ప్రజలకు సాగునీరు అందించిన ఘనత తమదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కట్టిందన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757